తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
17 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# ఇప్ప...నీ గొప్ప... ఈ తరానికి తెలిసేదెలా..!



- **ఆదివాసీల ఇలవేల్పు ఇప్పచెట్టు**
- **ఇప్ప పువ్వు ధర పెంచాలి:తుడుందెబ్బ**



**కొత్తగూడ, ఏప్రిల్ 16 (జనంసాక్షి):** చెట్టు పుట్ట మా జీవితం ప్రకృతితో మమేకమై జీవించే ఆదివాసీల జీవన విధానం మొత్తం అడవిపై ఆధారపడి ఉంటుంది.అలా నివసించే ఆదివాసీలకు అడవిలో చెట్లు పుట్టలే వారికి దేవుళ్ళు వారి మిత్రులు.ఆదివాసీలు ప్రకృతి ప్రేమికులు, ఆరాధికులు, ఆదివాసీలు పుట్టుక నుండి చావు వరకు వారి సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేకంగా ఉంటాయి.అడవిపై ఆధారపడి జీవనం సాగించే ఆదివాసీలకు ఇప్పచెట్టుతో విడదీయలేని అనుబంధం ఏర్పడింది.బాహ్య ప్రపంచానికి "ఇప్పచెట్టు" అనగానే అందరికీ గుర్తు వచ్చేది "ఇప్పసారా" అనే పదం మాత్రమే.కానీ ఆదివాసీల జీవనంలో భాగమైన ఇప్పచెట్టు ఆకులు,పూలు, కాయాలు,కాయాలనుంచి వచ్చే పప్పు, బెరడు, చెట్టు కూడా గృహోపకరణాలు తయారీలో ఉపయోగపడుతుంది.ఆదివాసీ సమాజంలో ఇప్పచెట్టును కొన్ని ప్రాంతాల్లో తమ ఇలవేల్పుగా కృతజ్ఞత భావంతో పూజిస్తారు.

వసంత ఋతువు ప్రారంభం కాగానే ఇప్పచెట్లు పూలు పుస్తాయి.ఆ పూల సువాసన అడవంతా గుబాళిస్తుంది.ఉదయాన్నే చల్లనిగాలి వీచే వేళలో ఇప్పపూల సువాసనతో మనసును ప్రశాంతంగా ఉంటుంది. నేలరాలిన ఇప్పపువ్వులను చూస్తే నేలపరిచిన బొండుమల్లేల్లా కనిపిస్తుంటాయి. వాటిని సేకరించడానికి తెల్లవారుజామునే ఆడమగ, చిన్నవాళ్ళు, ముసలివాళ్ళు కూడా బుట్టలతో అడవికి బయలుదేరి నేలరాలిన ఇప్పపువ్వులను ఎండను కూడా లెక్క చేయకుండా మిట్టమధ్యాహ్నం వరకు సేకరిస్తారు. మార్చి, ఏపిల్, మే నెలలో ఇదే వీరి దినచర్యగా ఉంటుంది.

**ఇప్పపూలు, కాయల ఉపయోగాలు:** ఎండ బెట్టిన విప్పపూలలో మాంసకృత్తులు,పిండి పదార్థం, ఖనిజ లవణాలు, పీచు పదార్థం, క్యాల్సియం, పాస్పరస్,‾ కరోటిన్,విటమిన్ సి, సక్లోజ్, వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.రక్తహీనతతో బాధపడేవారికి,



బాలింతలకు ఇప్పపూలు పోషకాహారంగా ఉపయోగపడుతుంది. గర్భిణీలో హిమోగ్లోబిన్ శాతం తక్కువ గా ఉండటం వల్ల ఎర్ర రక్తకణాలు తగ్గిపోయి రోగనిరోధక శక్తి లేక అనేక రోగాల బారిన పడుతున్నారు. కొన్ని సమయాల్లో మరణాలు కూడా సంభవిస్తున్నాయి.ఈ నేపథ్యంలో దీన్ని అధిగ మించడం కోసం ఐటీడీఏలు డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇప్పించి ఇప్పపూల పల్లి పట్టిలను, లడ్డూలను తయారు చేయిస్తున్నారు. వాటిని కొనుగోలు చేసి అంగన్వాడీ సెంటర్లలో చిన్నపిల్లలకు, గర్భిణీలకు ఉచితంగా పంచుతున్నారు.దీంతో కొంతవరకు పోషకాహార లోపాన్ని, బాలింతల మరణాల రేటును తగ్గించగలిగారు.అనేక అనారోగ్యాలకు ఔషధంగా ఇప్పపువ్వు ఉపయోగపడుతుంది. ఇప్పగింజలలోని పప్పులో నూనె, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. పప్పు నుంచి తీసిన నూనెతో వంట కూడ చేస్తారు. సబ్బుల తయారీకి కూడా ఈ పప్పును ఉపయోగిస్తారు.మోకాళ్ల నొప్పులకు ఈ నూనెతో మర్దన చేస్తే అద్భుతమైన ఉపశమనం లభిస్తుంది.నూనె తీసిన తర్వాత పిప్పిని భూమిలో వేస్తే పంట పొలాలకు సహజమైన ఎరువుగా ఉపయోగిస్తారు.ఇప్పచెట్టు కలపను ఇంటి తలుపులు,గుమ్మాలు,కిటికీలు,ఎడ్లబండి చక్రాల తయారిలో వినియోగిస్తారు.

**ఆదివాసీల ఆర్థిక వనరుగా ఇప్పపువ్వు:** పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవించే ఆదివాసీల ఆదాయ మార్గాల్లో మిగతా 2లో..

## అరవింద్‌ది ప్రభుత్వ హత్యనే

- **బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థి మృతదేహాన్ని అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నామత్కర్ నవీన్**



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్16 (జనంసాక్షి) :** బాసర త్రిబుల్ ఐటీ లో పియుసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అరవింద్ కుమార్ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడానికి నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా అధ్యక్షులు నవీన్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో పోస్టుమార్టం కోసం తీసుకొచ్చిన అరవింద్ కుమార్ మృతదేహాన్ని అడ్డుకొని నిరసన తెలిపారు. పదేపదే బాసర త్రిబుల్ ఐటీ లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడంలో ఉన్న వాస్తవ విషయాలను ప్రభుత్వాలు వెలికితీయడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని వారు ఆరోపించారు. ఇప్పటికీ 10 నుంచి 12 మంది విద్యార్థులు త్రిబుల్ ఐటీ సముదాయంలోనే ఆత్మహత్య చేసుకోవడంలో ఉన్న అసలు విషయాన్ని గుర్తించకపోవడం దారుణమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలపై సిబిసిఐడి ఎంక్వయిరీ చేసి ఆత్మహత్యలకు గల కారణకుల కఠినమైన రీతిలో చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అరవిందు కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్, సాయి సత్యం తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైంది

- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**
- **ఓటర్ సెల్ఫీ పాయింట్ ప్రారంభం...**

**ములుగు బ్యూరో,ఏప్రిల్16(జనం సాక్షి):** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటును ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఓటర్ సెల్ఫి పాయింట్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేను ఎన్నికలలో "నేను కచ్చితంగా ఓటు వేస్తాను అని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు మే 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెరిగేలా అందరూ ఓటు హక్కు ను ఉపయోగించుకోవాలని ,లోక్ సభ ఓటింగ్ శాతం పెంచే విధంగా ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్,ఏపీడి ఈజిఎస్ వెంకటనారాయణ,డిపిఎం సతీష్, ములుగు ఏపిఎం పాషా,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను ప్రారంభించాలి..

- **సింగరేణి ద్వారా రోజు గంట పాటు స్వచ్ఛమైన మంచినీరు అందించాలి..**
- **జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా..**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని 16 వ వార్డు రాంనగర్ కాలనీ లో గల సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం ఆవరణలో గల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను చేపట్టాలని సంబంధిత మెడికల్, మునిసిపల్ అధికారులను జిల్లా కలెక్టర్ అదేశించారు. 16 వ వార్డులో చెత్త పేరుకుపోయిన ప్రదేశాన్ని మంగళవారం ఆయన సందర్శించి వెంటనే తొలగించాలని మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు. తదనంతరం యాదవ నగర్ కాలనీ లో గల సింగరేణి గనుల నుండి వచ్చే నీటిని వడిసి పట్టి ఫిల్టర్ బెడ్ ద్వారా శుద్ధికరణ చేయాలని, 6వ గని లో గల ఫిల్టర్ బెడ్ ను సింగరేణి అధికారులతో కలిసి సందర్శించి నీటి సామర్థ్యం మిగతా 2లో..

# అంగరంగ వైభవంగా పసుపు దంచుట



**ఏటూరునాగారం, ఏప్రిల్ 16(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం పసుపు దంచుట కార్యక్రమం అంగరంగా వైభవంగా జరిగింది. ఈనెల 17వ తేదీన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా కల్యాణ వేడుకల్లో భాగంగా గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున హాజరై పసుపుకొమ్ములను దంచి పసుపు, బియ్యంతో తలంబ్రాలను తయారు చేశారు. ఉదయం అడవి నుంచి పాలపొరకను తీసుకువచ్చి రామాలయంలో ఏర్పాటు చేసిన పచ్చని పందిరిపై కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు అలంకరించారు. అనంతరం నిత్యారాధణ, అభిషేకం, ఆరగింపు, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకూర్పారణ హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అలాగే భద్రాచలం నుంచి తీసుకువచ్చిన ముత్యాల తలంబ్రాలను మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం నుంచి మేళతాళాలతో నృత్యాలు చేస్తూ ఆలయానికి చేరవేశారు. ఈ తలంబ్రాలను బుధవారం జరగబోయే కల్యాణవేడుకల్లో వినియోగించనున్నట్లు అర్చకులు యల్లాప్రగడ నాగేశ్వర్‌రావు శర్మ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోగుల లక్ష్మీనారాయణ, వేణుగోపాల్ లాహోటీ, తాడూరి రఘు, కమిటీ సభ్యులు గాడిచర్ల సాంబయ్య, దీనబంధు స్వామి, శ్రీను, బ్రహ్మం, సదానందం, శ్రీను, సంతోష్, ప్రసాద్, సంతోష్, రాజేష్, రమేష్, గడ్డం వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు ఘనస్వాగతం



**నెరడిగొండ ఏప్రిల్16 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రోజున ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ శ్రేణులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన బూత్ స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు వెళుతున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు నెరడిగొండ మండల సమీపంలోని రోల్ మామడ టోల్ ప్లాజా వద్ద బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తోపాటు ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భూక్య జాన్సన్ నాయక్ పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు అక్కడ భారీగా తరలివచ్చి గజమాలతో ఘనస్వాగతం పలికారు. సమావేశం అనంతరం కేటీఆర్ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మండల కేంద్రంలోని స్వగృహంలో రెండు గంటల పాటు పలువురు నేతలతో మాట్లాడి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు.

## మహిళ అదృశ్యం



**ఖానాపురం, ఏప్రిల్ 16 (జనం సాక్షి) :** మండల పరిధిలోని ఓ మహిళ అదృశ్య మైన సం ఘటన మంగళ వారి పేట గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై రఘుపతి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మంగళ వారి పేట గ్రామానికి చెందిన కుసుమ దివ్య(30) భర్తసతీష్ సోమవారం రోజున ఇంటిలో నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిందని తెలుపుతూ వారి తండ్రిదాసరి వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఆమె ఇంట్లో నుండి వెళ్లేటప్పుడు లైట్ గ్రీన్ కలర్ సారీ ధరించి ఉన్నది ఎవరికైనా ఆచూకీ తెలిస్తే 8712485234, 8712685025 ఖానాపూర్ పోలీస్ వారిని సంప్రదించవలసిందిగా ఎస్సై తెలిపారు.



## వలలోచిక్కిన మీనం

**మంగపేట ఏప్రిల్ 16(జనంసాక్షి) :** వలలో చిక్కిన 15 కేజీల పెద్ద మీనం...మండలంలోని చెరుపల్లి గ్రామపంచాయతీలోని పెద్ద చెరువు వద్ద మంగళవారం చేపల కోసం జాలరులు వల లను ఏర్పాటు చేయగా పెద్ద 'మీనం 'ఒక్కసారిగా వలలో చిక్కడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.ఆ మీనం సుమారుగా 15 కేజీలకు పైగా ఉండడంతో వాళ్ల ఒక్కసారిగా వారు ఆశ్చర్యాన్ని గురయ్యారు.

## భద్రాచల సీతారాముల కళ్యాణానికి సుగంధ హారాలు బహుకరణ



**మంగపేట ఏప్రిల్ 16(జనంసాక్షి) :** శ్రీరామ నవమిని పురస్కరించుకుని భద్రాచలంలో నేడు జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణానికి జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి శాంబశివరెడ్డి అరుదైన సుగంధ హారాలను మంగళవారం భద్రాచలం ఆలయ అధికారులకు, అర్చకులకు అందించినట్లు తెలిపాడు. బుధవారం సాంబశివరెడ్డి మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ సుగంధ హారాలను కేరళ రాష్ట్రం నుండి తెప్పించినట్లు తెలిపాడు. స్వామి వారి కళ్యాణం కోసం యాలకులతో హస్త కళాకారుల చేత ప్రత్యేకంగా రూపొందించినట్లు తెలిపాడు. ఈ సుగంధ హారాలను స్వామి వారికి కల్యాణ మండపంలో సమర్పించాలని అనుకున్నామని కానీ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సుగంధ హారాలను దేవస్థానం అధికారులకు ఒకరోజు ముందుగానే మంగళవారం నాడు అందజేసినట్లు ఆయన వెల్లడించాడు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఈవో రామకృష్ణ జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసరాజు,వాసు, ఆలయ అర్చకులు అమరవాది మురళి కృష్ణమాచార్యులు,ఆలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఇప్ప...నీ గొప్ప...ఈ తరానికి తెలిసేదెలా..!

ఇప్పపూలదే ప్రధాన స్థానం.ఆదివాసీలు వ్యవసాయం కంటే అటవి ఉత్పత్తులపైనే ఎక్కువగా ఆధారపడి జీవిస్తారు.ఇప్పపూలతో ఇటు ఆరోగ్యం,అటు ఆదాయం రెండూ లభిస్తున్నాయి.ఇప్పచెట్టు చాలా సంవత్సరాలడ కాలం వరకు బ్రతుకుతుంది.ఇవి అడవిలో జంతువులకు, పక్షులకు ఆహారం,ఆశ్రయాన్ని ఇస్తున్నాయి.ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి అటవీ ఉత్పత్తులను సేకరించే ఆదివాసీలు..వాటిని ఎలా అమ్ముకోవాలో తెలియక దళారుల చేతుల్లో మోసపోతున్నారు.ఆటవీ ఉత్పత్తులను ప్రభుత్వమే కొని ఆదివాసీల జీవనోపాధికి, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలి. జిసిసి ద్వారా కొనుగోలు చేసినప్పటికీ కష్టానికి తగ్గ ఫలితం రావట్లేదని ఆదివాసులు ఆవేదన వ్యక్తమరుస్తున్నారు.

**ఆదివాసీల కుటుంబంలో ఆనందాన్ని తెచ్చే ఇప్పపూలు:** ఆదివాసీలు పోడు వ్యవసాయంపై మాత్రమే ఆధారపడి జీవిస్తారు. వారుసాగు చేసుకునే పంటలు కూడా వర్షాధార పంటలే ఒక్కోసారి వర్షాలు సరిగా లేకపోతేనో లేక పంటల కాలం ముగిసిన తర్వాత కొంత మంది ఆదివాసీలు జీవనోపాధి కోసం తమ కుటుంబాన్ని, బంధువులను వదిలి మైదాన ప్రాంతాలకు వలస వెళతారు. అలా జీవనోపాధి కోసం వెళ్లిన వారు ఇప్పపూల సమయం రాగానే పూలు సేకరిసేకరించడానికి తమ ఇండ్లకు చేరుకుని తమ కుటుంబంతో, బంధువులతో ఆనందం గడుపుతారు.ఆహారంగా ఇప్పపువ్వు అడవి ప్రాంతంలో తిరిగే సమయంలో ఆహారంగా తీసుకొని వారికి కావాల్సిన వనమూలికలను దుంపలను సేకరిస్తూ జీవిస్తూ ఉంటారు.

**ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలలో ఇప్పపువ్వు:** ఆదివాసీల సంప్రదాయాల్లోని పండుగలకు, శుభకార్యాలకు ఇప్పసార తప్పనిసరిగా ఉంటుంది.ఆదివాసీలే స్వయంగా తాము సేకరించిన ఇప్పపూలతో నాణ్యమైన సారా తయారు చేస్తారు.వివాహ శుభకార్యాల్లోనూ, దినకర్మకాండ సందర్భంలోనూ, పండుగలకు ఇంటికి వచ్చిన అతిథులకు ఇప్పసారాను మర్యాదపూర్వకంగా ఇవ్వడం ఆచారం.ఇది ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాల్లో అంతర్భాగామే...ఊరబెట్టిన ఇప్పపూల ఆవిరితో సారాను తయారు చేస్తారు.

**ఇప్ప చెట్టును రాష్ట్ర వృక్షంగా గుర్తించాలి:పూనెం సందీప్ తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షులు**



ఇప్పపూల సేకరణలో ఆదివాసీలు అడవి జంతువుల దాడికి గురైన సంఘటనలు కూడా జరుగుతున్నాయి.ఇప్పపూలను ఎలుగుబంట్లు అమితంగా ఇష్టపడతాయి.ఇప్పచెట్లు ఉండే ప్రాంతంలో ఎక్కువగా అవి సంచరిస్తుంటాయి.తెల్లవారుజామున ఇప్పపూలు సేకరించడానికి వెళ్లినవారు ఒక్కోసారి వాటితో ముఖాముఖిగా తలపడాల్సి ఉంటుంది. అలాంటి ప్రమాదం పొంచి ఉండే ప్రాంతాలలో ఆదివాసీలు గుంపుగా వెళ్లి అప్రమత్తతో ఉండి ఇప్పపూలను సేకరిస్తూ ఉంటారు.భద్రాచలం,సమ్మక్క సారక్క దేవతలకు నైవేద్యంగా సమర్పించడం జరుగుతుంది.ఐటీడీఏ శాఖ ,రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి కిలోకి 29 కాకుండా 50 రూపాయల వరకు పెంచాలి.ఆదివాసి తుడుందెబ్బ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుందని అన్నారు.తరుగు పేరుతో ఆదివాసులను మోసం చేయడం సాహిచం అన్నారు.గతంలో మాదిరిగానే వారికి తాడిపత్రిలు ఇవ్వాలని అదేవిధంగా ఇప్పచెట్టును రాష్ట్ర వృక్షంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు.

## 108 వాహనంలో ప్రసవం



**కొత్తగూడ ఏప్రిల్ 16 (జనంసాక్షి) :** మహబూబాద్ జిల్లా గూడూరు మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన ఈసం రమాదేవి పురిటి నొప్పులతో బాధపడుతూ 108 కి సమాచారం అందించగా అక్కడికి చేరుకొని వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ప్రసవం చేసిన 108 సిబ్బంది.పండంటి ఆడబిడ్డకు జన్మనివ్వడం జరిగింది.తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు.వారిని మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించడం జరిగింది.తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండడంతో 108 సిబ్బంది హనుమంతు,రాజును కుటుంబ సభ్యులు,మహబూబాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్,మెడికల్ ఎగ్జిక్యూటివ్ మహేష్ లు అభినందించడం జరిగింది.

## పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను ప్రారంభించాలి..

నీటి శుద్దికరణ, నాణ్యత ప్రమాణాలను పరిశీలించి గణపురం మండలం గాంధీనగర్ లో గల మిషన్ భగీరథ ల్యాబ్ ఈ నీటిని పరీక్ష చేసిన తరువాత పట్టణ ప్రజలకు మంచినీరు సరఫరా చేయాలని తగు సూచించారు. నీటి శుద్ధికరణ కోసం గోదావరి ఇసుక రవాణా కోసం అన్ని అనుమతులు మంజూరు చేస్తామని, ఈ వేసవి కాలం పూర్తయ్యే వరకు సింగరేణి యాజమాన్యం సగటున రోజు ఒక గంట పాటు నల్లా కలెక్షన్ ల ద్వారా నీటి సరఫరా అందించాలని కోరారు. యాదవ నగర్, కృష్ణకాలనీలకు ఏప్రిల్, మే, జూన్, ఈ 3 నెలలు నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సింగరేణి అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్, ఏఈ రోజా, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి పొలిటికల్ ప్రొఫెషనల్ బ్లాక్ మేలర్

● **బిజెపి రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్**



**స్టేషన్ ఘన్ పూర్ , ఏప్రిల్ 16 (జనం సాక్షి)** : ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఒక రాజకీయ ప్రొఫెషనల్ బ్లాక్ మేలర్ అని బిజెపి రాష్ట్ర నాయకుడు మాదాసు వెంకటేష్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాదాసు వెంకటేష్ మాట్లాడుతూ తన రాజకీయ లబ్ధికోసం పక్కన వారి రాజకీయ భవి ష్యత్ ను సైతం నాశనం చేయడానికి కూడా వెనుకాడ ని నైజం కడియం శ్రీహరిది అని అన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ విజయం ఖాయం అని అన్నారు. కడియం శ్రీహరి అవకాశవాద రాజకీయాల వల్ల అన్ని పార్టీల ఉమ్మడి వరంగల్ జిల్లా మాదిగనాయకుల రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకం అయిందని,తన లాంటి ఎందరో నాయకు లను తన రాజకీయ లబ్ధికోసం వాడుకున్నారని,ఎన్నిక లలో గెలిచాక,తన స్వార్థం కోసం,బిడ్డ కడియం కావ్య రాజకీయ భవిష్యత్ కొరకు కేసీఆర్ ను బ్లాక్ మెయిల్ చేసి బీఆర్ఎస్ పార్టీ ఫండ్ తీసుకొని వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించుకొని,మరుసటి రోజే కాంగ్రెస్ పార్టీ లో చేరి ఎంపీ టికెట్ దక్కించుకున్నారని అన్నారు. బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై ఉన్న వ్యతిరేకతతో బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ భారీ మెజారిటీతో గెలుస్తారని, మూడో సారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేయడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ రూట్ కన్వీనర్ గట్టు కృష్ణ గౌడ్,జాఫర్ గడ్ మండల పార్టీ అధ్యక్షుడు కోరుకొప్పుల నగేష్ గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు బుర్ర తిరుపతి గౌడ్ , వద్దుల తిరుపతి,జాఫర్ గడ్ మండల ప్రధాన కార్యదర్శి గోదారి సాయి రామ్,దళిత మోర్చా మండల అధ్యక్షుడు గాదెపాక శ్రీను, ఓబీసీ మొర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నెర్రేల రాజు, స్టేషన్ ఘనపూర్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు రడపాక శ్రీనివాస్, రడపాక రాజ్ కుమార్, చెరిపెల్లి త్రిశుల్,శివునిపల్లి బూత్ అధ్యక్షుడు కుంభం సతీష్,ఘనపూర్ బూత్ అధ్యక్షుడు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



**ములుగు బ్యూరో, ఏప్రిల్16 (జనం సాక్షి):** మంగళవారం రోజు అగ్నిమాపక వారో త్సవాలలో భాగంగా అగ్నిమాపక కేంద్రా ధికారి ఎండి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ములుగు పట్టణ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు అనేది అనుకోకుండా సంభవిస్తాయి అవి మనం నిత్యం ఉపయోగించే వంట గ్యాస్ ద్వారా కూడా కావచ్చు అలాంటప్పుడు వంట చేస్తున్నప్పుడు గ్యాస్ ప్రమాదం సంభవిస్తే ఏ విధంగా ఆ అగ్ని ప్రమాదాన్ని అరికట్టాలో మాక్ డ్రిల్ ప్రోగ్రాం చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో పి.మహేశ్వర్ ఎల్ఎఫ్, టి.రమేష్ డిఓపి,జే.సురేందర్ ఎఫ్ఎం, బి.దన్ సింగ్ హెచ్జి మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## కురవి వీరభద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి తుమ్మల



**డోర్నకల్/కురవి, ఏప్రిల్ 16 (జనం సాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారిని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ తో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 19న మహబూబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు.

## స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుల పదవీ విరమణ అభినందన సభ



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 16 (జనం సాక్షి) :** జెడ్ పి ఎస్ స్ ఏనుగల్ పాఠశాల పరిధిలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఏప్రిల్ మే నెలలో పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ ఏనుగల్ పాఠశాలలో ఉద్యోగ విరమణ సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ గాయపు లింగారెడ్డి అధ్యక్షత వహించడం జరిగినది. ఈ నెలలో చింత నెక్కొండ పాఠశాల నుండి ఎల్ ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్ గా రిటైర్ అవుతున్న జడల చంద్రశేఖరంకి, అలాగే మే నెలలో రిటైర్ అవుతున్న ఏనుగల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కోమాకుల మల్లికార్జున అలాగే లాలు తండా పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్నటువంటి ఎడ్ల రవికుమార్ సేవలను కొనియాడుతూ కాంప్లెక్స్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ శ్రీమతి కోట హైమావతి గుర్తు చేయడం జరిగినది. ఈ స్కూల్ కాంప్లెక్స్ నుండి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వారిలో కోట హైమావతి , డాక్టర్ బొమ్మెర కుమారస్వామి , తాటిపల్లి చైతన్య , చిదురాల సుదర్శన్ , పాక శ్రీనివాస్ , ఉండడం ఈ కాంప్లెక్స్ అభివృద్ధికి సంకేతం అని తెలియజేయడం జరిగింది. ఇలాగే ఈ కాంప్లెక్స్ లోని ఉపాధ్యాయులు అందరూ కూడా వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో నమోదు శాతం పెంచాలని అలాగే పాఠశాలలను ఒక ఆదర్శవంతమైనటువంటి విధంగా తయారు చేయాలని కోరారు.

## అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటు

● **మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబును నిన్న రాత్రి హన్మకొండలో అక్రమ అరెస్ట్ చేశారన్నారు. కాసీంపల్లి గ్రామ రైతులు వాళ్ల పొలాల వద్దకు వెళ్ళాలి అంటే నానా ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు కావాలని కోరితే అందుకు స్పందించిన ప్రభుత్వం రైతుల మాట ప్రకారం వారి పొలాల్లో కొంత మేర నష్టం జరుతది అని తెలిసి, వాళ్ల ఒప్పందం ప్రకారమే కాసీంపల్లి నుండి కుర్తి ఒర్రె వరకు 15 లక్షల రూపాయల టెండర్ వర్క్ పూర్తి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 25 లక్షలు మంజూరు చేసి కుర్తి ఒర్రె నుండి తుండ్ల రోడ్డు వరకు రోడ్డు వేయడం జరిగిందని, పని పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇది అభివృద్ధిలో భాగంగా రైతుల డిమాండ్ మేరకు వేసిన రోడ్డు అని తెలిపారు. ఇది సుమారు 3 సంవత్సరాల క్రితం జరుగగా ఈ విషయంపై నిన్న కేసు పెట్టి ఈ రోజు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తల పై కేసులు బనాయించి అరెస్టు చేసి ఈ ఎన్నికల సమయంలో భయభ్రాంతులకు గురిచేసేందుకే ఇలాంటి చర్యలకు పూనుకుంటున్నారని, ఇలాంటి కుట్రలను ఖండిస్తున్నట్లు చెప్పారు.

## పోలీసుల తనిఖీల్లో 5.37 లక్షల స్వాధీనం

**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 16 (జనం సాక్షి) :** వరంగల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యములో రాబోయే లోకసభ ఎలక్షన్ లలో భాగంగా నిర్వహించిన వాహనాల తనిఖీలో 5లక్షల 37 వేల 200 రూపాయలు లభించినట్లు వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ తెలిపారు. అండర్ బ్రిడ్జి, శివ నగర్ లో సరియైన ఆధారాలు లేకుండా నగదు డబ్బు రవాణా చేస్తున్న 1). పత్తిపాక రమేష్ తండ్రి నర్సింగం, నివాసం: శివనగర్ వరంగల్‌కు చెందినతని వద్ద రూ: 2.50.000/- రూపాయలు 2) పాశికటి శంకర్ తండ్రి లక్ష్మినారయణ . పెరుకవాడ, వరంగల్ అను అతని వద్ద రూ : 1.77.200 /- 3). తోట జగన్ తండ్రి బసవయ్ ఖిలా వరంగల్ గారి నుండి రూ : 1.10.000/- ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండా రవాణా చేస్తున్నందున స్వాధీనంలోకి తీసుకొని మొత్తం నగదు: రూ 5.37.200/- ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఇన్చార్జి గారికి తగు చర్య నిమిత్తం అప్పగించారు.

# వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి





● **జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**మహదేవపూర్/కాటారం ఏప్రిల్ 16 (జనం సాక్షి)** : వేసవిలో మంచినీటి ఎద్దడి సమస్యలు ప్రజలకు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా సంబంధిత అధికారులతో కలిసి మహదేవ పూర్, కాటారం మండలాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. మహదేవపూర్ మండల కేంద్రంలో దుబ్బగుడేం గ్రామం తో పాటు బొమ్మపూర్ ఎస్సీ కాలనీ, రాపల్లి కోట గ్రామాల్లో, కాటారం మండల కేంద్రంలోని స్థానిక అయ్యప్ప కాలనీ వీధిలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సందర్శించారు. మిషన్ భగీరథ పైప్ లైన్ నల్ల కనెక్షన్ ద్వారా ఇంటింటా నీరు సరఫరా అవుతుందా లేదా సమస్యలు ఉంటేతెలుపలని ఇంటి యజమాని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇంటిలో ఉన్న కుటుంబ సభ్యుల సంఖ్య నీటి వినియోగంపై ఆరాతీశారు. సంబంధిత మండల పరిషత్ ఎంపీడీవో ఆర్డబ్ల్యూఎస్ గ్రిడ్ ఏఈలు గ్రామపంచాయతీ కార్యదర్శిలు రానున్న 3 నెలలు మంచినీటి ఎద్దడి లేకుండా గ్రామాలలో ఎక్కడ సమస్యలున్న పైపులైన్ లీకేజీలు ద్వారా నీటినిఆరికట్టి నీరు వృధా కాకుండా తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజలకు మంచినీరు సమస్యలు తలెత్తకుండా ప్రతి ఇంటింటికి మంచినీరుఅందించే విధంగా తక్షణమే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశిం చారు. ఆయన వెంట ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇంజనీర్ సాయిలు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు. మహదేవపూర్ తాసిల్దార్, పంచాయతీరాజ్ ఏఈ రవీందర్. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినయ్ ఉన్నారు.

## మజ్జిగ అందిస్తున్న జర్నలిస్ట్



**తరిగొప్పుల, ఏప్రిల్ 16 (జనంసాక్షి) :** తరిగొప్పుల మండల కేంద్రంలోని మండు వేసవిలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు మండల కేంద్రానికి చెందిన చెన్నూరి మహిపాల్ ఆధ్వర్యంలో ఉచితంగా చల్లని మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్ఎస్ టిఫిన్ సెంటర్ ఎదురుగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వేసవి తపానికి తట్టుకోలేక ప్రజలు చల్లటి మజ్జిగ తాగేందుకు బారులు తీరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కాటారం ఏప్రిల్ 16 (జనం సాక్షి)** కాటారం మండలం గంగారాం గ్రా మంలో మంగళవారం రోజున ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రా న్ని సీఈఓ సతీష్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ పం డి ంచిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొను గోలు కేంద్రాల్లోని ధాన్యం విక్రయించాలన్నారు. అలాగే రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని దళారులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం విక్రయించవద్దని విక్రయిస్తే ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో సతీష్ అమాలి సంఘం అధ్యక్షులు జక్కుల మల్లయ్య ఉపాధ్యక్షుడు నీలాల బాబు అమాలి సంఘం సభ్యులు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పండ్ల దుకాణంలో చోరీ

**నెక్కొండ ,ఏప్రిల్ 16 (జనం సాక్షి ):**నెక్కొండ పట్టణ కేంద్రంలో తహసి ల్దార్ కార్యాలయం ముందు పండ్ల కొ ట్టులో చోరీ గోసిక అనిల్ కుమార్ కు చెందిన పండ్ల దుకాణంలో సోమ వా రం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు కాంట బాట్లు ఆపిల్స్ దానిమ్మ పండ్లు మొత్తం దొంగిలి ంచారని బాధితుడు తెలిపాడు. సుమారు 5000 రూపా యల వరకు విలువ ఉంటు ందని పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపారు . గత 15 రోజుల నుండి షాపు బంద్ చేశానని షాపులోనే పండ్లు కాంటా బాట్లు అన్ని పెట్టాను కానీ ఆ 15 రోజులు యధావిధిగా ఉన్నాయి కానీ ఈరోజు మంగళవారం ఉదయం చూసేసరికి దొంగలు ఎత్తుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేసిన అనిల్ కుమార్ గత పది రోజుల క్రితం పక్కనే ఉన్న మహమ్మద్ పాష మటన్ షాపులో బిలుగు మొద్దు మటన్ కొట్టేది గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేయని పాష బిలుగు ముద్దు విలువ 2000 రూపాయలు ఉంటుందని పాష తెలిపాడు. దొంగతనం జరిగిన విషయం తెలిసి చుట్టుపక్కల షాపుల యజమానులు ఆందోళన చెందుతున్నారు.

# వడదెబ్బ పడకుండా అవగాహన కార్యక్రమం




## ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య



**ములుగుబ్యూరో,ఏప్రిల్15(జనం సాక్షి):**-ములుగు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధి కారి డాక్టర్ అప్పయ్య ఆదేశాల మేరకు జిల్లాలో వడదెబ్బ పై, జిల్లాలోని ప్రజలకు మార్చి 15 నుండి అవగాహన కార్యక్ర మాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది.ఇందులో ఉపాధి హామీ కార్మికులకు,వరి ధాన్యాలు కొనుగోలు చేసే కేంద్రాలలో పనిచేస్తున్న వారికి, భవన నిర్మాణ కార్మికులకు,అడవి పనులలో తునికాకు సేకరణ చేయువారు వడదెబ్బ పడకుండా అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుంది. జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు ఉపకేంద్రాలలో,సామాజిక ఆరోగ్య కేంద్రాలలో,జిల్లా ఆసుపత్రుల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్స్ ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది.పనులకు వెళ్లేవారు ఈ యొక్క ఓఆర్ఎస్ పాకెట్ను వెంట తీసుకెళ్లాలని, అవసరమైన చోట దీనిని ఉపయోగించుకోవాలని తెలిపారు.ఇదే కాకుండా నిమ్మరసం, మజ్జిగ, పళ్ళరసాలు వంటి వి సేవించాలని తెలిపారు. ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ లేని సందర్భంలో మన ఇంట్లో కూడా మనము ఓఆర్ఎస్ ద్రావణాన్ని తయారు చేసుకోవచ్చును. చిటికెడు ఉప్పు,చారెడు పంచదార,ఒక లీటర్ నీటిలో కలిపి వాటికి నిమ్మరసం కలిపినట్లయితే మనకు ఓఆర్ఎస్ ద్రావణం తయారవుతుంది.దీనిని కూడా సేవించవ చ్చు .ఇప్పటివరకు జిల్లాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు జిల్లా వ్యాప్తంగా 30 వేల వరకు లబ్ధిదారులకు పం పిణీ చేయడం జరిగిం దని ,డాక్టర్ అప్పయ్య తెలి పారు. పనులకు వెళ్లేవారు ఉదయం 11లోపు తిరిగి ఇంటికి రావాలని లేనిచో వడదెబ్బ కు గురి అయ్యే ప్రమాదం ఉంటుందని తెలిపారు. సన్నని వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించాలని,బయటికి వెళ్లినప్పుడు గొడుగు,టోపీ,మరియు టవల్ లాంటి సాంప్రదాయ తలపాక ఉపయోగించాలని ,ఎండలో బయటకు వెళ్ళేటప్పుడు చెప్పులు ధరించాలని తెలిపారు.మీకు దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు త్రాగాలని ,ప్రయా ణించేటప్పుడు త్రాగునీరు వెంట తీసుకెళ్లాలని తెలిపారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి మూడు గంటల మధ్య ఎండలో బయటకు రాకూడదని,మధ్యాహ్నం బయట ఉన్నప్పుడు శారీరక కష్టంతో కూడిన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎండ ఎక్కువగా ఉండే సమయంలో వంట చేయడం మానుకోవాలని,వంట చేసే ప్రదేశానికి తగినంత గాలి వెలుతురు ఉండే విధంగా చూసుకోవాలని ,ఆల్కహాల్, టీ, కాఫీ మరియు కార్బోనేటెడ్ శీతల పానీయాలు తీసుకోకూడదని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను ఉంచకూడదని తెలిపారు.వడదెబ్బ లక్షణాలు కోమాలోకి వెళ్లడం,మూర్ఛపోవడము, శరీరం యొక్క ఉష్ణోగ్రత 40 డిగ్రీ సెంటీగ్రేట్ పైబడి ఉండటం, తలనొప్పి ఉండటం,వికారం మరియు వాంతులు ఉండటం లాంటి లక్షణాలు ఏమైనా ఉన్నట్లయితే వెంటనే దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి,చికిత్స కోసం వెళ్లాలని లేదా 108 కి కాల్ చేయాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజులలో ఉష్ణోగ్రతలు ఇంకా ఇంకా పెరుగుతాయని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వడదెబ్బ సూచనలు పాటించాలని జిల్లా ప్రజలను కోరారు.

# కొమ్మూరి నాయకత్వంలో చామల కిరణ్ గెలుపుకి కృషి చేస్తాం




## జనగామ పట్టణ కురుమ సంఘం నాయకులు

**జనగామ బ్యూరో, ఏప్రిల్ 16(జనంసాక్షి ):** భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయంలో మా పాత్ర కీలక ంగా ఉంటుంది. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నాయకత్వంలో పార్టీ విజయానికి కృషి చేస్తాం. ఈరోజు జనగామ పట్టణ కురుమ స ంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమా వేశంలో జనగామ కురుమ సంఘం మరి యు బిల్డింగ్ కాంట్రాక్టు అసోసియేషన్ అధ్య క్షులు బాల్దె మల్లేశం మరియు యేంద్రు వైక ుంఠం అధ్యక్షతన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక కర్షక బడుగు బలహీన వర్గాలను ఆదుకున్నది కాంగ్రెస్ పార్టీని ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీ ల పథకం విజయవంతంగా కొనసాగుతున్న తరుణంలో ఈ దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ కావాలంటే బడుగు బలహీన వర్గాలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో మేము చేరామని రానున్న ఎన్నికల్లో జనగామ నియోజ కవర్గ ంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో అన్ని వర్గాల ప్రజల దగ్గరికి వెళ్లి భువనగిరి పార్ల మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం కోసం నిరంతరం కృషి చేస్తామని, అహర్నిశలు పనిచేసే వారి విజయంలో కీలక పాత్ర పోషిస్తామని ఈ సందర్భంగా అన్నారు. అలాగే వివిధ సామాజిక వర్గాలకు సంబంధించినటువంటి నాయకులను కార్మిక కర్షక మేధావి వర్గాన్ని చైతన్య పరుస్తూ ముందుకు సాగుతామని ఈ సందర్భంగా వారు అన్నారు. కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో మేమందరం కూడా ముందుకు సాగుతామని సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కేడి శ్రీనివాస్, గాదరి సిద్ధ రాములు, రేవెల్లి రామచందర్, గాదరి పవన్ కళ్యాణ్ ,సాయికిరణ్, ప్రవీణ్, గవ్వల శ్రీను ,కెమిడి ఉపేందర్, బాల్దె మైసయ్య, గవ్వల శ్రీనివాస్, బర్ల సిద్దులు, బాల్దె శ్రీశైలం,ఐలయ్య రాములు,తోటకూరి మైసయ్య, బేజాడి కేశవులు, జట్ట యాదగిరి, బుగ్గ నర్సింహులు, బాల్దె సత్తయ్య, బాలయ్య, శ్రీను, కర్ర వెంకటేష్, గాదరి కృష్ణ, పరశు రాములు, సందీప్ కుమార్, సాయికుమార్, సాయి మాధవ, మంగ బాలరాజు ,మంగ యాదగిరి, గువ్వల సత్తయ్య ,కర్రె రాములు, ఐలయ్య ,దండు మల్లేశం, మంగ రాజారం ,మంగ శంకర్ ,మంగ రామచంద్ర, మల్లేష, యాదగిరి,గుడిశా సిద్దులు మంగరాజు బుగ్గ శ్రీను బడికే రాజు మంగ రామానుజులు భారత సత్తయ్య, మహేష్, బాలమైన రాములు, మల్లయ్య, బర్ల మల్లయ్య, దండు జాంగిర్ మంగ సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభిం చిన ఎమ్మార్వో ,సిఐ



**నెక్కొండ ,ఏప్రిల్ 16 (జనం సాక్షి ):** ప్రజల దహార్తిని తీర్చడం ఒక సేవ భావమే తహసిల్దార్, సిఐ సహజంగా అన్నదానం, రక్త దానం, వస్త్ర దానం, చేయడం చాలా మంచిది అని అంటారు మన పెద్దలు ఆ కోవలోకే చలి వేంద్రాల ద్వారా ప్రజల దా హార్తిని తీర్చడం కూడా ఒకటి గా మేము భావిస్తున్నామని మంగ ళవారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తాసిల్దార్ సెంటర్లో నవత ఆటో యూనియన్ చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆటో యూనియన్ నవత ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు మోడియం సురేష్ మాట్లాడుతూ ప్రజలకు ఈ రకంగా సేవ చేయడం మా ఆటో యూనియన్ ఒక మహత్తర కార్యంగా అదృష్టంగా మా యూనియన్ భావిస్తున్నామని ఆయన అన్నారు. కార్యక్రమంలో నెక్కొండ ,లింగగిరి ,సూరిపల్లి ,దీక్షకుంట ,పెద్ద కురుపుల ,గుండ్రపల్లి ఆటో యూనియన్ అడ్డాల నేతలు- తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సరపర సక్రమంగా జరిగేలా చూడాలి



**నల్లబెల్లి ఏప్రిల్ 16 (జనం సాక్షి):** గ్రామాలలో మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని మండల ప్రత్యేక అధికారి గోవిం దరాజన్ అన్నారు. మంగళవారం మండలంలోని రుద్రగూడెం, మేడ పల్లి, రాంపూర్ గ్రామాలలో మంచి నీటి సరఫరా పై పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు మంచినీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏమైనా రిపేర్లు వస్తే వెంటనే చేపించి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్సింహా మూర్తి, ఎంపీఓ కూచన ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు పద్మనాభ స్వామి, రంజిత్, శ్రావణ్ పాల్గొన్నారు.

# భవిష్యత్తును నిర్ణయించేది ఓటు మాత్రమే

**వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి**

**మెప్మా కార్యాలయం లో స్వీప్ -2024 కార్యక్రమం**




**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 16 (జనం సాక్షి)** భవిష్యత్తును నిర్ణయి ంచేది ఓటు మాత్రమే అని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు. లోక్ సభ ఎన్నికల నేపద్యం లో వరంగల్ లోక్ సభ నియోజక వర్గ పరిధిలోని 106 %-% వరంగల్ (తూర్పు)లో స్వీప్ -2024 (సిస్టమాటిక్ ఓటర్ ఎడు ్యకేషన్ ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమంలో భాగం గా మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మెప్మా సమావేశం మందిరంలో ఆశయం పట్టణ సమాఖ్య సభ్యులకు ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేయడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా బల్దియా టిపిఆర్ఓ కోలా రాజేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో నోడల్ అధికారి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలక భూమిక వహిస్తుందని ప్రధానంగా యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని ఓటు హక్కు ప్రాధాన్యతను స్వయం సహాయక మహిళ బృందాల సభ్యులకు తెలియజేసి పెద్దయెత్తున ప్రజలు ఓటింగ్ లో పాల్గొని పోలింగ్ శాతం పెంచేలా పట్టణ సమాఖ్యలు తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఈ సందర్భం గా సమాఖ్య సభ్యుల చే ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో టిఎంసి రమేష్ సి ఓ లు నాగరాజు శ్రీలత రజిత రమ ప్రవీణ్ సఫియా రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో సాధారణ డెలివరీల శాతాన్ని పెంచాలి

**లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకం**

**భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు**

**పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్, 1994పై ఓరియెంటేషన్ సదస్సు**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ బ్యూరో, ఏప్రిల్ 16(జనంసాక్షి ):** నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకం అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం నాడు, జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో లిఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, డీసీపీ సీతారాంలతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్లి పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్, 1994పై ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, అసోసియేషన్ అధ్యక్షులు, పీఓలు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, సూపరింటెండెంట్ లకు ఓరియెంటేషన్ సదస్సు, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్, 1994ను సరిగ్గా అమలు చేయాలన్నారు. అలాగే లింగ నిష్పత్తి శాతాన్ని పెంచాలన్నారు. జిల్లా స్థాయిలో మల్టీ మెంబర్ కమిటీని ఏర్పాటు చేశావన్నారు. పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ ప్రకారం భ్రూణ హత్యలు చట్టరీత్యా నేరమని అన్నారు. ఈ చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి (3) సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 10,000 జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ చర్యల పట్ల ప్రోత్సహించిన వారికి, సహకరించిన వారికి (3) ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 50,000 జరిమానా విధించడం జరుగు తుందని వివరించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రజలకు లింగ నిష్పత్తిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా లో ఎక్కడా కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో, స్కానింగ్ సెంటర్లలో ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసి ఈ చట్టంపై అవగాహన కల్పించాలన్నారు. అదే విధంగా రిజిస్ట్రేషన్ అండ్ రెగులేషన్ యాక్ట్ 2010 ప్రకారం, జిల్లాలోని అన్ని క్లినిక్ లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. మండల స్థాయిలో ప్రత్యేక టీంలను నియమించాలని, పీవోలు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు ప్రతి ఆసుపత్రిని సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి ఆసుపత్రిలో రిజిస్టర్ లను సరైన విధంగా నిర్వహించాలని, ఫైల్ లలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ లేని క్లినిక్ లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఆసుపత్రిలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ప్రతి ఆసుపత్రిలో ఈ యాక్ట్ ప్రకారం మార్గదర్శకాలను అనుసరించాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుంచి ఎన్ఓసీని కచ్చితంగా తీసుకోవాలని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉండాలని అన్నారు. అలాగే మౌలిక సదుపాయాలను కల్పించాలని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలో సాధారణ డెలివరీల శాతాన్ని పెంచాలన్నారు. అలాగే ప్రజలకు సాధారణ డెలివరీల పట్ల అవగాహన కల్పించాలన్నారు. అన్ని పీహెచ్సీలు, సీహెచ్సీలలో సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రసూతి మరణాలు, పిల్లల మరణాలు ఎక్కడ కూడా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాంటి సంఘటనలు ఎదురైతే సంబంధిత ఆసుపత్రిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రుల్లో లేబర్ రూంలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రతి ఆసుపత్రిలో రక్త నిల్వలు సరిపడా అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అలాగే ప్రత్యేక రక్త దానం శిబిరాలను, డ్రైవ్ లను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్, 1994పై, రిజిస్ట్రేషన్ అండ్ రెగులేషన్ యాక్ట్ 2010పై పీవోలు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, తదితరులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారు, భ్రూణ హత్యలు చేసే వారి గురించి ఫిర్యాదు చేయడానికి 104, 1098 టోల్ ఫ్రీ నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు. అలాగే లింగ ఎంపిక నిషేధ చట్టంపై అవగాహన కల్పించేందుకు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ హరీష్ రాజ్, డీసీహెచ్ఎస్ సుగుణాకర్ రాజు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు, పీఓలు, మెడికల్ అధికారాలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, అసోసియేషన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షలు తప్పనిసరి

## జిల్లా వ్యవసాయ అధికారి ఉష



**నల్లబెల్లి ఏప్రిల్ 16 ( జనం సాక్షి):** ప్రతి రైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని జిల్లా వ్యవసాయ అధికారి డి ఉష పేర్కొన్నారు. మండలంలోని రేల కుంట, రంగాపురం, నల్లబెల్లి, మేడపల్లి గ్రామాలను మంగళవారం వారు సందర్శించి వరి కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు, భూసార పరీక్షల పై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉషా మాట్లాడుతూ యాసింగ్ లో సన్న వడ్లను పారా బాయ్ చేయలేరు కనుక నూకలు కాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. కోత సమయంలో అధిక గాలులతో కూడిన వర్షాలు లేదా వడగండ్ల వాన పడితే వరి పడిపోయే అవకాశం ఉందన్నారు. అలాంటి సమయంలో వరిని నిలబెట్టాలని సూచించారు. వేసవిలో భూములను లోతుగా దున్నుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాన్ని తప్పనిసరిగా పాటించాలన్నారు. పచ్చిరొట్టె విధానంతో భూములలో సారవతాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కన్సల్టెంట్ జాతీయ ఆహార భద్రత మిషన్ అధికారి సారంగం, టెక్నికల్ జిల్లా వ్యవసాయ అధికారి సిహెచ్ కృష్ణారెడ్డి, మండల వ్యవసాయ అధికారి పరమేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

# ఫిష్ బ్రీడింగ్ పనులను పరిశీలించిన

## ఏపిఓ గిరి హరీష్



**మల్హర్, ఏప్రిల్ 16(జనంసాక్షి** )మంగళవారం రోజున పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిదిలోని ఊర చెరువులోని ఫిష్ బ్రీడింగ్ పనులను పరిశీలించిన ఎపిఒ గిరిహరీష్. అనంతరం కూలీలతో మాట్లాడుతూ కొలతల ప్రకారం పని చేస్తే ఒక్క రోజుకు 300 రూపాయలు వస్తాయి అని తెలిపారు. పని ప్రదేశం లో కూలీల కు మంచి నీళ్లు, నీడ పందిరి ,మెడికల్ కిట్ ఏర్పాటు చేసినార అని అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామ పంచాయతి లలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పని ప్రదేశం లో కూలీలకు మంచి నీళ్లు, నీడ పందిరి, మెడికల్ కిట్ ఏర్పాటు చేయగలరు అన్ని సూచించనైనది. ఈ కార్యక్రమం లో టెక్నికల్ అసిస్టెంట్ రేగా శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర సంతోష్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.

# ఎరువులు, విత్తనాలు ఎంఆర్పి ధరకే విక్రాయించాలి

## జిల్లా వ్యవసాయ అధికారిణి కల్పన



**బెల్లంపల్లి, ఏప్రిల్ 16, (జనంసాక్షి) :**ఎరువులు, విత్తనాలను డీలర్లు ఎంఆర్పి ధరకే విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారిణి కల్పన ఆదేశించారు. మంగళవారం ఆమె బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల గోదాం నిలువలు, స్టాక్ రిజిస్టర్ నిలువలు సరి చూశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరు డీలర్లు విత్తనాలకు ఇండెంట్లు పెట్టుకొని నాణ్యమైన విత్తనాలు సకాలంలో తెప్పించాలని ఆదేశించారు. డీలర్లు అందరూ విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలనికోరారు. ఎరువులు, విత్తనాలను ఎమ్మార్పీ ధరల లోపు విక్రయించాలని ఆదేశించారు. నిబంధనలను అతిక్రమించిన డీలర్ల పై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఆమె వెంట నెన్నెల వ్యవసాయ అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి రాం చందర్ ఉన్నారు.

# నేడు తిరుమలనాథ స్వామి సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సీతారాముల కళ్యాణం



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 16(జనం సాక్షి )** :మండల కేంద్రంలోని శ్రీ తిరుమలనాథ స్వా మి దేవస్థా నంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహిం చడం జరు గుతుందని అర్చకుడు కలకోట రామా నుజాచార్యులు తెలిపారు. ఈ కళ్యాణ మహో త్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాద శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు. అదేవిధంగా మండలంలోని తాటికొండ గ్రామానికి కిలోమీటర్ దూరంలో గల గుట్టపై వెలిసిన శ్రీ సీతా రామచంద్రస్వామి దేవస్థానంలో నేడుబుధవారం సీతా రాములకళ్యాణం అంగరంగ వైభవంగానిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకుడు జీడి కంటి వర్ణాచార్యులు, దేవస్థానం చైర్మన్ పండుగ భద్రయ్య తెలిపారు. ప్రతి సంవత్సరం సీతారామ కళ్యాణానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారని, ఇక్కడ కళ్యాణం తో పాటు జాతర నడుస్తుందని, ఈ జాతరలో వివిధ దుకాణాలు వేలు స్తాయని తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవానికి దాతలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు తీసుకోవాలని అన్నారు. చిల్పూర్ మండలంలోని నష్కల్ గ్రామంలో ప్రతి సంవత్సరం సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకుడు, పాలకమండలి సభ్యులు తెలిపారు. ఈ కళ్యాణానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు తీసుకోవా లని కోరారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ



**ఖానాపురం ఏప్రిల్16జనం సాక్షి** జిల్లాలో ఎండ వేడిమి తీవ్రంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తప్పనిసరి అయితేనే బయటకు వెళ్లాలని డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణఅన్నారు.మంగళవారం మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ప్రతి మంగళ వారం జరిగే ఆరోగ్యం మహిళా కార్యక్రమాన్ని , మరియుఅన్ని రకాల ఆరోగ్య కార్యక్రమాల వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ మండలంలో ఏ ఒక్కరు కూడా వడదెబ్బకు గురికాకుండా చూడాలని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకునేలా చేయాలనివైద్యులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరియుఅన్ని సబ్ సెంటర్లలో ప్యాకెట్స్, ఆశా కార్యకర్తల వద్ద,అంగన్వాడి సెంటర్లలో, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వద్దతప్పనిసరిగా ORS ప్యాకెట్స్ పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ జ్యోతి,గ్రామీణ ప్రాంత వైద్యులు డాక్టర్ రుచిత, డాక్టర్ కల్పన,డాక్టర్ రాకేష్ మరియు వైద్య సిబ్బంది స్టాఫ్ నర్స్ మంగమ్మ,హెల్త్ సూపర్వైజర్ దేవిక హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, రాంప్రసాద్ రెడ్డి, ఏఎన్ఎంలు విజయ,రాణిసుజాత ,జ్యోతి,రమాదేవి,భార్గవి ,జ్యోతి, రమ్య,ఆశాలు పాల్గొన్నారు.

# పెద్ద వంగర మండల నూతన ఎంపీపీ గా బాధ్యతలు స్వీకరించిన బొమ్మరబోయిన కల్పన రాజు యాదవ్



**పెద్దవంగర ఏప్రిల్ 16(జనం సాక్షి )** నూతన ఎంపీపీ బాధ్య తలు స్వీకరించిన బొమ్మరబోయిన కల్పన యాదవ్ మంగ ళవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీ డీఓ వేణుమాధవ్ ఆధ్వర్యంలో అవుతాపురం గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ విధులు నిర్వహి ంచారు. ప్రస్తుతం ఎంపీపీగా బొమ్మరబోయిన కల్పన రాజు యాదవ్ బాధ్యతలు స్వీకరించారు గత నెల 23వ తేదీనప్రవేశ పెట్టబడిన అవిశ్వాస తీర్మానంలో పదవిని కోల్పోయిన ఈదురు రాజేశ్వరి స్థానంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించారు.అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ కల్పన రాజు యాదవ్ మాట్లాడుతూ.ముందుగా స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, మరియు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి,కి మండల కాంగ్రెస్ద కృతజ్ఞతలు తెలిపారు. మండల అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిలు బానోత్ రవీందర్, బానోత్ విజయ, ఎర్ర సభిత, ఈరంటీ అనురాధ, మెట్టు సౌజన్య లకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి వెంకన్న, మోహన్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లచర్ల గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

## అలుపెరుగని పోరాట యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

## కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ లాలు నాయక్



**డోర్నకల్, ఏప్రిల్ 14 (జనం సాక్షి)**ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు డోర్నకల్, కురవి, సీరోల్ మండలాల వ్యాప్తంగా డోర్నకల్ మున్సిపాలిటీ, గొల్లచెర్ల గ్రామంలోని ఎక్స్ రోడ్ వద్ద కెవిపిఎస్ మండల అధ్యక్షుడు పెంకటి వెంకట రాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు , కుల సంఘాల నాయకులు,అంబేద్కర్ యువజన సంఘాలు, వివిధ పార్టీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నాయకులు మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ లాలు నాయక్,కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ సంఘటన జిల్లా అధ్యక్షుడు వెంకన్న,బానోత్ కాస్నా నాయక్, తాటికొండ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ గంధంసిరి ఉపేందర్, మాజీ ఉప సర్పంచ్ సురేష్, గూడూరు వెంకన్న,కొడవండ్ల గిరి, ఐలి వెంకన్న, మేకపోతుల వెంకన్న, పరిస్య నాయక్, బొంపల్లి శ్రీను, వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు,వవిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల కోడ్ అమలుతో తీర్మానాలు లేకుండానే ముగిసిన సర్వసభ్య సమావేశం



**భీమిని, ఏప్రిల్ 16, (జనంసాక్షి) :**మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ రాజేశ్వరి అనుమతి ఎంపీడీవో బి గంగా మోహన్ ఎంపీపీ అధ్యక్షతనమండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఈ సమావేశానికి అధికారులు అధికారులు నాయకులు హాజరు కావాల్సి ఉండగా కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు వైస్ ఎంపీపీ మైనారిటీ మెంబర్ తప్ప మిగతా ఎంపీటీసీలు హాజరు కాలేదు అయినప్పటికీ పోరం ఉండడంతో సమావేశాన్ని నిర్వహించి, ఆయా శాఖల అధికారులు తయారు చేసిన నివేదికలను చదివి వినిపించారు వ్యవసాయ విస్తరణ అధికారి కార్తీక్ మాట్లాడుతూ 2023 24 సంవత్సరానికి గాను 7324 మంది రైతులకు గాను 5840 మంది రైతులకు రైతుబంధు అందినట్లు తెలిపారు. ఇప్పటికీ 14 మంది రైతులు వివిధ కారణాలు చేత మృత్యువాత పడగా వారికి మూడు కోట్ల 75 లక్షల రైతు బీమా చెల్లించడం జరిగిందని సభకు తెలిపారు రైతు నేస్తం కార్యక్రమం ద్వారా శాస్త్రవేత్తలతో నేరుగా రైతులతో మాట్లాడించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలియజేయాలని అన్నారు. విద్యుత్ శాఖ నుండి ఎవరు హాజరు కాలేదు విద్యాశాఖ నుండి ఎవరు సభకు హాజరు కాలేదు స్త్రీ శిశుసంక్షేమ శాఖ నుండి సూపర్వైజర్ రమాదేవి హాజరై అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను సభకు వివరించారు. మొత్తం 21 సెంటర్లు ఉండగా ఒక అంగన్వాడి 4 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని వీటిని త్వరలోనే భర్తీ చేస్తామని తెలిపారు మైనార్టీ మెంబర్ హరీష్ మాట్లాడుతూ త్వరగా నోటిఫికేషన్ విడుదల చేసేలా చూడాలని చిన్నపిల్లలకు ఇబ్బంది జరుగుతుందని సభ దృష్టికి తీసుకువచ్చారు రూరల్ వాటర్ సప్లై మిషన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి కొరత లేకుండా చర్యలు చేపడుతున్నామని సభకు తెలిపారు. ఆరోగ్య శాఖ నుండి సూపర్వైజర్ శ్రీనివాస్ హాజరై ఆసుపత్రిలో చేపట్టిన కార్యక్రమాలను సభకు వివరించారు పంచాయతీరాజ్ శాఖ ఇన్చార్జి కళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశా లల్లో భాగంగా 65 లక్షల రూపాయలు మంజూరయ్యాయని వీటి ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తున్నట్లు సభకు వివరించారు పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం విద్యుదీకరణ తదితర కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందిరా క్రాంతి పతం వెలుగు నుండి ఏటీఎం ప్రకాష్ మాట్లాడుతూ 16 గ్రామ సంఘాలు ఉన్నాయని ఈ గ్రామ సంఘాలకు 14 కోట్ల 76 లక్షల రూపాయలను ఇప్పటివరకు రుణాలు అందించడం జరిగిందని నలుగురు వ్యక్తులకు పీఎం సూర్య ఘర్ లో భాగంగా నలుగురు వ్యక్తులకు సోలార్ సిస్టం అందించడం జరిగిందని తెలిపారు. ఎంపీ ఓ సాఫ్దర్ అలీ మాట్లాడుతూ గ్రామపంచాయతీలో త్రాగునీరు వార్షిక కార్యక్రమాలు చేపట్టుకున్నామని ఎక్కడైనా తాగునీటి ఇబ్బందులు తలుచుతే వెంటనే సమాచారం అందించాలని 24 గంటల్లో త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించే ఏర్పాటు చేస్తామని సభకు తెలిపారు. ఎంపీటీసీలు తమ తమ గ్రామాల పరిధిలో ఎలాంటి త్రాగునీటిసమస్యలు ఉన్న తెలియపరచాలని విన్నవించారు. ఈ సమావేశానికి ఆర్ అండ్ బి మత్స్యశాఖ ఆర్టీసీ ఆబ్కారీ శాఖ ఇరిగేషన్ శాఖ నుండి అధికారులు ఎవరూ సభకు హాజరు కాలేదు. దీని ప్రత్యేక దృష్టి సారించి అన్ని శాఖల అధికారులు వచ్చేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. గ్రంథాలయ అధికారి రామారావు మాట్లాడుతూ గ్రంథాలయానికి రోజు 30 నుండి 40 మంది పాఠకులు వస్తున్నారని వారి కోసం వివిధ రకాల బుక్కులు అందుబాటులో ఉన్నాయని కాంపిటీటివ్ ఎగ్జామ్స్ రాసే యువకుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భాస్కరరావు మాట్లాడుతూ ఈజీఎస్ ద్వారా 9650 మందికి పని కల్పించినట్లు సభకు తెలిపారు. పని స్థలల్లో ఎండ తీవ్రతలు తట్టుకునేందుకు మంచినీటి సౌకర్యం వైద్య సౌకర్యాన్ని అందుబాటులో ఉంచడానికి ఎంపీడీవో సహకరించారని అందరి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు ఇప్పుడు పోలిక వచ్చే ప్రతి వ్యక్తికి 300 రూపాయల వరకు కూలీ తోందని తెలిపారు ఎంపీడీవో బత్సల్వార్ గంగ సమస్యలున్న అధికారుల ``గైర్హాజరైన శాఖల పై ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ సమావేశానికి వైస్ ఎంపీపీ మధు, మైనారిటీ మెంబర్ అరీఫ్, అధికారులు హాజరయ్యారు.